

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 01 ఏప్రిల్ 2024



# వైసీపీ రాక్షస పాలనను తరిమికొట్టడమే ఏకైక లక్ష్యం



* రాబోయే 40 రోజులు మండల దీక్ష చేసినట్లుగా నిష్టగా పని చేద్దాం
* రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా పొత్తు కోసం తపించాను
* రాబోయేది కూటమి ప్రభుత్వమే.. భారీ మెజార్టీతో ఎక్కువ సీట్లు గెలవబోతున్నాం
* మూడు పార్టీల కార్యకర్తలు సమష్టిగా గెలుపు కోసం ముందుకు
* పిఠాపురం నియోజకవర్గ మూడు పార్టీల నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమన్వయ సమావేశంలో శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: 'మూడు పార్టీల సమన్వయంతో, పొత్తుల మీద ఎన్నికలను ఎదుర్కోవాలంటే సీట్ల కేటాయింపుల్లో ఎన్నో షరతులు, ఎన్నో అలకలు, మరెన్నో సంఘర్షణలు ఉంటాయి. కానీ వైసీపీ రాక్షస పాలన నుంచి రాష్ట్రాన్ని బయటపడేయాలనే ఒకే ఒక్క లక్ష్యంతో ఏర్పడిన జనసేన–తెలుగుదేశం–బీజేపీ పార్టీల పొత్తు విషయంలో ఎలాంటి అరమరికలు లేకుండా పొత్తు కుదిరింది. జనసేన పార్టీ ఎన్ని సీట్లలో పోటీ చేయాలి అనే దాని మీద పవన్ కళ్యాణ్ లెక్క వేయలేదు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు బాగుండాలి, వైసీపీ కీచక పాలన నుంచి ప్రజలను బయటపడేయాలనే ఒకే ఒక్క లక్ష్యంతో పొత్తులకు ఎలాంటి షరతులు పెట్టకుండానే ముందుకు వెళ్లాం. రాష్ట్రం కోసం, ప్రజల బాగు కోసం వెనక్కు తగ్గేవాడిని కాదు ' అని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అన్నారు. ఆదివారం పిఠాపురంలో జనసేన– తెలుగుదేశం– బీజేపీ నాయకుల ఆత్మీయ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పిఠాపురం నియోజక వర్గం టిడిపి ఇంచార్జ్ శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ గారు, కాకినాడ లోక్ సభ అభ్యర్థి శ్రీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ గారు, పిఠాపురం నియోజక వర్గం బీజేపీ ఇంచార్జ్ శ్రీ బి. కృష్ణంరాజు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... "పొత్తుల వల్ల మా పార్టీ నాయకులు కూడా చాలా నలిగిపోయారు. చాలా మంది రాజకీయంగా పోటీ చేయలేకపోయామని బాధపడ్డారు. కానీ రాష్ట్రం కోసం మనసుతో స్పందించాను. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు గొప్పగా ఉండాలంటే కచ్చితంగా మూడు పార్టీలు కలిసి రాష్ట్రంలో పాలన సాగించాలని భావించాను. బీజేపీ కేంద్ర పెద్దలు తమకు ఎంపీ స్థానాలు ఎక్కువ కావాలని కోరితే రెండు ఎంపీ స్థానాలకే జనసేన పరిమితమైనా, బీజేపీ పెద్దల మనోభీష్టాన్ని కాదనకుండా ముందుకు వెళ్లాం. అందరినీ కలుపుకొని వెళ్లాలన్నదే నా ఆకాంక్ష.

*** 80 శాతం మంది పొత్తుకు అంగీకరించారు**

ఒక పార్టీలో విభిన్నమైన వ్యక్తులు, ఆలోచనలు ఉంటాయి. ప్రతి విషయంలోనూ ఏకాభిప్రాయం రాకపోవచ్చు. కానీ ఒక నిర్ణయం తీసుకునే ముందు ఎక్కువ మంది దేనివైపు మొగ్గు చూపుతున్నారో ఆ మార్గంలోనే వెళ్లాల్సి ఉంటుంది. పొత్తు విషయంలో కూడా జనసేన, టీడీపీ పార్టీల్లో మొదటే 70 నుంచి 80 శాతం మంది పొత్తుకు అంగీకరించారు. దీంతోనే పొత్తుకు ముందడుగు పడింది. 2014లో ఎలాంటి షరతులు, డిమాండ్లు లేకుండా అప్పటి తెలుగుదేశం, బీజేపీ పొత్తుకు జనసేన సంపూర్ణంగా మద్దతు తెలిపింది. అప్పటి పరిస్థితుల్లో 10 మందిని ఎన్నికల్లో నిలబెట్టే సత్తా ఉన్నప్పటికీ రాష్ట్ర విభజన అనంతరం సుస్థిరమైన పాలన కోసం సంపూర్ణంగా మద్దతు ఇచ్చాం. ఎలాంటి డిమాండ్లు, పదవులు ఆశించలేదు. ఇప్పుడు.. 2024లో సైతం జనసేన బలం పెరిగింది అని తెలిసినా గందరగోళం లేకుండా ముందడుగు వేయాలనే తలంపుతో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదన్న లక్ష్యంతోనే పొత్తులకు మనమే చొరవచూపాం. బీజేపీ–టీడీపీ పార్టీల వంటి బలమైన పునాదులు, సమూహాన్ని క్రమశిక్షణతో నడిపించే మెకానిజం జనసేన పార్టీ ఇంకా సంపాదించలేదు. మనకు యువబలం, పోరాడేతత్వం మెండుగా ఉన్నాయి. ఎన్నికల సమయంలో దశాబ్దాలుగా రాజకీయం చేస్తున్న పార్టీల ఎత్తుగడలు, ఎలక్షనీరింగ్, సమన్వయం చాలా కీలకం. జనసేన పార్టీ ఎల్లప్పుడు మంచిని స్వీకరిస్తునే ఉంటుంది. కొత్త విషయాలను, పార్టీ నిర్మాణాన్ని ఇతర పార్టీల నుంచి తెలుసుకుంటూ ముందుకు కదులుతాం.

*** శ్రీ చంద్రబాబుని జైల్లో పెట్టినప్పుడు బాధేసింది**

నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవం, ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పని చేసి, సైబరాబాద్ వంటి ప్రత్యేక నగరాన్ని తయారు చేసిన తెలుగుదేశం పార్టీ అధినేత శ్రీ చంద్రబాబు గారిని వైసీపీ ప్రభుత్వం అకారణంగా జైల్లో పెట్టినప్పుడు చాలా బాధపడ్డాను. రాజమండ్రి వెళ్తున్నపుడు దారి పొడవునా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తమ నాయకుడి కోసం పడిన తపన కదిలించింది. అందుకే రాజమండ్రి జైల్లో శ్రీ చంద్రబాబు గారిని కలిసిన తరువాత నా వంతుగా ఏదైనా చేయాలి అనుకున్న సమయంలో కచ్చితంగా వచ్చే ఎన్నికల్లో రెండు పార్టీలు కలిసి ఎన్నికలకు వెళ్తాయని ప్రకటించాను. అప్పుడు ఆశించినట్లుగానే బీజేపీ కూడా తరువాత పొత్తులోకి రావడం ఆనందం కలిగించింది. నేను పొత్తు కోసం ఎంతగా తపించానో... పొత్తును గెలిపించడం కోసం మూడు పార్టీల నాయకులు అంతే కష్టపడాలి. అందరం కలిసి ఈ వైసీపీ పాలనను తరిమికొట్టాలి.

*** శ్రీ వర్మ గౌరవానికి భంగం కలగనివ్వబోము**



శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ గారి నాయకత్వ పటిమ, సమర్ధత, ప్రతిభ నేను పూర్తిగా అర్థం చేసుకున్న వాడిని. శ్రీ చంద్రబాబు గారు గీసిన గీత దాటను అని వర్మ గారు చెప్పడం నాకు ఆనందం కలిగించింది. పిఠాపురంలో నా గెలుపు బాధ్యత తీసుకున్న శ్రీ వర్మ గారికి ... నేను గెలిచిన అనంతరం ఎట్టి పరిస్థితుల్లో ఆయన మర్యాద తగ్గకుండా, గౌరవానికి భంగం కలగకుండా చూసుకుంటాను. ఒంటెద్దు పోకడలకు పోను. పిఠాపురం నియోజకవర్గంలోని మూడు పార్టీల మండల నాయకులకు, నియోజకవర్గ నాయకులను తగిన విధంగా సమన్వయం చేసుకుంటాం. పిఠాపురం అభివృద్ధికి ఏం చేయాలి అన్నదానిపై మూడు పార్టీల నాయకులు ఎప్పటికప్పుడు చర్చించి నిర్ణయం తీసుకుందాం. బీజేపీ ఆంధ్రప్రదేశ్ కు రక్షణగా ఉండాలనే ఏకైక కోరికనే కేంద్ర పెద్దల వద్ద కోరాను. అలాంటి బీజేపీ నాయకులను కూడా నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తాం. జనసేన పార్టీ నుంచి కాకినాడ లోక్ సభ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కష్టపడి పైకి ఎదిగిన యువకుడు. 2017లో రూ. 10 లక్షల పెట్టుబడితో మొదలు పెట్టిన టీ టైం వ్యాపార ప్రస్థానం దేశం దాటి నేపాల్ లో కూడా విస్తరించింది. యువత తెలివితేటలకు ఉదయ్ శ్రీనివాస్ ప్రత్యక్ష తార్కాణం. వైసీపీ నుంచి పోటీ చేస్తున్న చలమలశెట్టి సునీల్ మంచి వ్యక్తే అయితే తప్పుడు పార్టీలను ఎంచుకుంటారు. ఆయన ఇక్కడ సంపదను పట్టుకుపోతే... ఉదయ్ శ్రీనివాస్ ఇక్కడ నుంచి సంపద సృష్టించి యువతకు దారి చూపుతాడు. అలాంటి యువకుడికి మీరంతా అండగా నిలబడాలి.



*** పింఛన్లు అందరికీ అందేలా కృషి చేద్దాం**

ప్రతి నెల అందాల్సిన సామాజిక పింఛన్లు ఎన్నికల కోడ్ వల్ల ఈ నెల ఆలస్యం అయ్యే అవకాశం ఉంది. వాలంటీర్లు లేకుండా పింఛన్లు పక్కాగా పంపిణీ చేయడంలో అధికారులకు తగిన విధంగా మూడు పార్టీల నాయకులు తోడ్పాడాలి. ఎన్నికల నియమావళిని అనుసరించి తగిన విధంగా ప్రభుత్వ యంత్రాంగానికి సహాయం చేద్దాం. వచ్చే కూటమి ప్రభుత్వంలో ఒక్క సంక్షేమ పథకం కూడా ఆగిపోదని ప్రజలకు చెప్పండి. ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు నేను సహాయం చేశాను అంటే సొంతంగా సినిమాలు చేసి సంపద సృష్టించి ఆ డబ్బును ఆపదలో ఉన్న వారికి పంచాను. వచ్చే కూటమి ప్రభుత్వంలో సంపద సృష్టించి కచ్చితంగా ప్రతి పథకాన్ని అమలు చేస్తాం. ఇప్పుడున్న ప్రభుత్వంలో ఇస్తున్న దానికంటే ఎక్కువగానే ఇస్తాం తప్ప ఏ మాత్రం పథకాలు నిలిపివేసేది లేదు. వైసీపీ పాలనలో మద్యం, గంజాయి, ఇసుక, ల్యాండ్ మాఫియా వంటి వాటిని అరికడితే అన్ని పథకాలకు కచ్చితంగా డబ్బులు సర్దుబాటు అవుతాయి. వైసీపీ దోపిడీ అరికడితే సంక్షేమ పథకాలు అప్పులు లేకుండానే అమలు చేయొచ్చు. నేను మరోసారి గట్టిగా చెబుతున్నాను.. వచ్చేది కూటమి ప్రభుత్వమే. మనం కచ్చితంగా గెలుస్తున్నాం. భారీ మెజార్టీతో ఎక్కువ సీట్లు గెలవబోతున్నాం. మూడు పార్టీల్లోని ప్రతి కార్యకర్త నాయకుడు 40 రోజుల మండల దీక్ష చేసినట్లు, రంజాన్ రోజా రోజులు ఉపవాసం ఉన్నట్లు నిష్టగా మన ప్రభుత్వ స్థాపనకు పని చేద్దాం. చిన్నపాటి ఇబ్బందులు ఉన్నా రాష్ట్ర భవిష్యత్తు, ప్రజా క్షేమం అనే రెండే అజెండాలుగా సమష్టిగా ఎన్నికలను ఎదుర్కొందాం. ఘన విజయం సాధిద్దాం" అన్నారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
సోమవారం, 01 ఏప్రిల్ 2024

ADITYA HOSPITALS
Healthcare... Redefined
ఆదిత్య హాస్పిటల్స్
మల్టీ స్పెషాలిటీ క్లినిక్
Dr. SATHEESH KUMAR ADDANKI
MBBS, MD, DNB, FCD
PHYSICIAN & DIABETOLOGIST
Dr. VENEELA PASUPULETI
MBBS, DGO, DNB
GYNAECOLOGIST & OBSTETRICIAN
Our Services
• Specialized Diabetic Care
• Diabetic Foot /wound Care
• Pregnancy / Infertility
• Women Health Problems
• Covid Care / Home Quarantine Package
• Health Checkup / Cancer Screening
• Elderly Care / BP / Thyroid Disorders
• Asthma, Heart, Kidney & Liver Diseases
LAB / ECG / 2D ECHO / Pharmacy Services
Home Blood Sample Collection 720 720 0605
• Covid Home Quarantine Care
• Online Video Consultation
• For Appointments / Emergency
+91 720 720 0604 / 05
TIMINGS:
Mon to Sat : 9am-2pm & 5pm-9pm
Sun: 10am-12pm (Appointments Only)
MIG - 281, Mahaveer Towers, Near Preeti Urology Hospital, Road No.4, KPHB, Hyderabad - 500 072

## పురుహూతిక అమ్మవారిని దర్శించుకున్న శ్రీ పవన్ కళ్యాణ్



* శక్తి పీఠంలో ప్రత్యేక పూజలు
* అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన జనసేనాని
* శ్రీ పాద శ్రీవల్లభస్వామి దర్శనం
* అష్టోత్తర కుంకుమార్చనతో విశిష్ట పూజలు నిర్వహించి వేదాశీర్వచనాలు అందించిన అర్చకులు

శతఘ్ని న్యూస్: అష్టాదశ శక్తి పీఠాల్లో మహిమాన్విత క్షేత్రంగా పేరుగాంచిన పిఠాపురం శ్రీ పాదగయ క్షేత్రాన్ని ఆదివారం ఉదయం జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు సందర్శించారు. పురుహూతిక అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అష్టోత్తర కుంకుమార్చన చేసి, అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. పూజా క్రతువులను ఆలయ సంప్రదాయం ప్రకారం పూర్తి చేసి అమ్మ ఆశీస్సులు స్వీకరించారు. ఆలయానికి చేరుకున్న శ్రీ పవన్ కళ్యాణ్ గారికి అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. మొదట విఘ్నేశ్వరుని పూజించి శ్రీ పాద శ్రీవల్లభుడి మూల స్థానం అయిన అవదంభర వృక్షానికి ప్రదక్షిణలు చేశారు. దత్తాత్రేయ అవతారం అయిన శ్రీ పాదవల్లభుని చరిత్రను ఈ సందర్భంగా అర్చక స్వాములు ఆయనకు వివరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.

* అయ్యవారు, అమ్మవార్లకు అర్చనలు

శ్రీపాద వల్లభుని దర్శనానంతరం స్పటిక లింగాకారుడైన శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి పురుహూతికా అమ్మవారి దర్శనానికి వెళ్లారు. శక్తి పీఠంలో ప్రదక్షిణ అనంతరం అమ్మవారికి పట్టు చీర సమర్పించారు. ఆలయ అర్చకులు పూజలు నిర్వహించారు. అత్యంత మహిమాన్విత శ్రీ చక్రాన్ని తాకి మొక్కులు మొక్కారు. అనంతరం పురుహూతిక అమ్మవారి ఆలయం మండపంలో వేద ఆశీర్వచనాలు, తీర్ధప్రసాదాలు అందచేశారు.

* దత్త పీఠ సందర్శన

అమ్మవారి దర్శనానంతరం ప్రముఖ దత్త క్షేత్రంగా పేరున్న దత్తపీఠానికి వెళ్లారు. అక్కడ శ్రీపాద వల్లభుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దత్తాత్రేయ స్వామి కరుణ కటాక్షాలు శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆకాంక్షలు సిద్ధించాలన్న సంకల్పంతో వేద మంత్రోచ్చరణలతో అర్చనలు చేశారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు శ్రీ పాదవల్లభునికి పట్టువస్త్రాలు సమర్పించారు. మోకాళ్లపై కూర్చొని దత్తాత్రేయునికి మొక్కారు. స్వామి వారికి పూజలు చేసిన ప్రత్యేక వస్త్రాలతో శ్రీ పవన్ కళ్యాణ్ గారిని సత్కరించారు. దత్తపీఠం ఆవరణలో ఉన్న అవదంభర వృక్షానికి నారికేళ ముడుపు కట్టి మొక్కులు మొక్కారు. ఈ కార్యక్రమంలో కాకినాడ లోక్ సభ జనసేన పార్టీ అభ్యర్థి శ్రీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, నియోజక వర్గ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## జనసేన రాష్ట్ర ఎన్నికల పర్యవేక్షణ కమిటీ నియామకం

శతఘ్ని న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పోటీ చేస్తున్న అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో ఎన్నికల పర్యవేక్షణకు అయిదుగురు సభ్యులతో రాష్ట్ర స్థాయి కమిటీని పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు నియమించారు. ఈ కమిటీలో శ్రీ బి.మహేందర్ రెడ్డి (పార్టీ ఉపాధ్యక్షుడు), శ్రీ పి.హరిప్రసాద్ (అధ్యక్షుల వారి రాజకీయ కార్యదర్శి), శ్రీ వేములపాటి అజయ్ కుమార్ (పార్టీ అధికార ప్రతినిధి – జాతీయ మీడియా), శ్రీ మర్రెడ్డి శ్రీనివాస్ (అనపర్తి ఇంఛార్జ్), ప్రొఫెసర్ కె.శరత్ కుమార్ (పార్టీ అధికార ప్రతినిధి) సభ్యులుగా ఉన్నారు. శ్రీ మర్రెడ్డి శ్రీనివాస్ పిఠాపురం నియోజకవర్గం సమన్వయ బాధ్యతలు చూస్తారు. జనసేన పోటీ చేస్తున్న 21 అసెంబ్లీ, 2 లోక్ సభ స్థానాలలో సమాయత్తం కావడం, సమన్వయం, ప్రచార వ్యవహారాల నుంచి పోల్, బూత్ మేనేజ్మెంట్ తదితర అంశాలను ఈ కమిటీ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంది. కమిటీ సభ్యులతో ఈ రోజు పిఠాపురంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు సమావేశమై దిశానిర్దేశం చేశారు.

## టిడిపి అభ్యర్థి అయితా బత్తుల, టిడిపి నేత మెట్లను కలిసిన కౌన్సిలర్



శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా, అమలాపురం: అమలాపురం అసెంబ్లీ ఎన్డీఏ కూటమితెలుగు దేశం అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావును, టిడిపి నేత మెట్ల రమణ బాబులను ఆయన స్వగృహం వద్ద 9వ వార్డ్ జనసేన కౌన్సిలర్ గొలకోటి విజయ లక్ష్మి –వాసు మర్యాదపూర్వకంగా కలిశారు. అమలాపురం నియోజకవర్గంలో టిడిపి జనసేన కూటమిలో భాగంగా ఆనందరావుకు తమ పూర్తి మద్దతు ఉంటుందని, 9 వార్డ్ జనసేన కౌన్సిలర్ గొల్లకోటి విజయలక్ష్మి వాసు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడ స్వామి నాయుడు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దున్నాల దుర్గ, గంధం శీను, లంకలపల్లి వీరేశ్వరరావు, మట్టపర్తి సాయిబాబు, మేకల బాబాజీ నల్ల మణికంఠ, గ్రంధి బాలాజీ 9వ వార్డ్ తెలుగుదేశం అధ్యక్షులు కుంచె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన, టిడిపి, బిజెపి పార్టీల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న రెడ్డి అప్పల నాయుడు



శతఘ్ని న్యూస్: ఏలూరు నియోజకవర్గంలోని శాంతినగర్ 6వ రోడ్ లో ఉన్న ఏలూరు నియోజకవర్గ పార్లమెంటు కార్యాలయంలో ఉమ్మడి పార్లమెంటు కూటమి అభ్యర్థి శ్రీ పుట్టా మహేష్ ఆహ్వానం మేరకు ఆదివారం జరిగిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఏలూరు నియోజకవర్గ జనసేన, టిడిపి, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి శ్రీ బడేటి రాధాకృష్ణయ్య (చంటి), ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు, ప.గో.జిల్లా ఎన్నికల కన్వీనర్ రాఘవయ్య చౌదరి, మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి ప్రసాద్. ఈ సమావేశంలో ఉమ్మడి ప.గో.జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు, ఏలూరు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి నియోజకవర్గాల ఎమ్మెల్యే అభ్యర్థులు, టిడిపి, జనసేన, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై విసుగు చెందిన 35 మంది టీడీపీలో చేరిక



శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా, ముమ్మిడివరం: ము మి ్మ డి వ ర ం మండలం కరివానిరేవు గ్రామం నుండి డా.బి ఆర్ అంబేద్కర్ ఆటో యూనియన్ వారు వై ఎస్ ఆర్ సి పి పార్టీలో విసుగు చెంది సుమారు 35 మంది వై ఎస్ ఆర్ సి పి పార్టీని వీడి మురమళ్ళ క్యాంపు కార్యాలయంలో ముమ్మిడివరం నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజేపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దాట్ల సుబ్బరాజు(బుచ్చిబాబు), గుత్తుల సాయి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా దాట్ల సుబ్బరాజు(బుచ్చిబాబు) తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అయినవెల్లి రామారావు మాట్లాడుతూ రాబోయే సార్వత్రికా ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బిజేపి పార్టీల నుండి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటి చేయుచున్న దాట్ల సుబ్బరాజు(బుచ్చిబాబు), ఎంపీ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్ ను అఖండ మెజారిటితో గెలిపించుకుంటాం అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ముమ్మిడివరం నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజేపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దాట్ల సుబ్బరాజు(బుచ్చిబాబు) మాట్లాడుతూ మీ కరివానిరేవు గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ది చేస్తాం అని మాట ఇచ్చారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీలో చేరిన వారిలో అయినవెల్లి రామారావు, పచ్చిమాల రామారావు,రెడ్డి నాగరాజు, సానబోయిన వీరబాబు, శీలం వీరబాబు, చుట్టుగుల్ల నాగరాజు, ముషిని శ్రీను, దంగేటి రమణ, శీలం రమణ, సబ్బతి సునీల్, యార్లగడ్డ వెంకట రమణ, యార్లగడ్డ దుర్గారావు, సవరపు నాగరాజు, సవరపు ప్రసాద్, సవరపు బాజ్జి, సవరపు శ్రీను, సవరపు లోవరాజు, సవరపు దుర్గారావు, సవరపు చంటిబాబు, సవరపు శ్రీనివాసరావు, అయినవెల్లి సుబ్బారావు, అయినవెల్లి శ్రీను, అయినవెల్లి దుర్గారావు, అయినవెల్లి రాజేష్, బాజ్జి, వీధి మహేష్ బాబు, మోర్త రాము, యార్లగడ్డ శామ్యూల్, యార్లగడ్డ సత్తిబాబు,పెన్నాడ వెంకటేశ్వరావు, సత్తాల సంపదరావు, ఉంద్రాజవరపు వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో చెయ్యేటి శ్రినుబాబు, రేకాడి రాంబాబు, అయినవెల్లి వలిబాబా, మట్టా రాహుల్, పెన్నాడ రాంబాబు, సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా ఉంటాం: కిల్లో రాజన్




శతఘ్ని న్యూస్: పాడేరు నియోజకవర్గం: గూడెం కొత్త వీది మండల పరిధిలోని, రాంపుల పంచాయితి బందవీది గ్రామానికి చెందిన రైతుల తాలూకా కాఫీ తోటలు కాలిపోవడం బాధాకరం అని జనసేన పార్టీ రూరల్ జిల్లా జాయింట్ సెక్రెటరీ కిల్లో రాజన్ పేర్కొన్నారు. కిల్లో రాజన్ మాట్లాడుతూ.. సంబంధిత రైతులు పంట కళ్లముందు అగ్నికి ఆహుతి అవ్వడం చూసి బోరుమని విలపించారు. ప్రధాన జీవనోపాధి తోట కావడంతో జీర్ణించుకోలేక పోతున్నారు. అందుకు ప్రభుత్వం వారు సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి రైతులకు ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం, నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేలా మా వంతుగా కృషిచేస్తామని హామీ ఇస్తూ, అధికారుల దృష్టికి తీసుకు వెళతామని జనసేన పార్టీ జి.కే వీధి మండల నాయకులు తరపున బరోసా ఇచ్చారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 01 ఏప్రిల్ 2024


## ఎల్ బి చర్ల గ్రామంలో మన కోసం మన నాయకర్ కార్యక్రమం



శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గం: ఎల్ బి చర్ల గ్రామంలో "మన కోసం మన నాయకర్" కార్యక్రమం నిర్వహించిన టీడీపీ, బీజేపీ లు బలపరిచిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్, నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పొత్తూరి రామరాజు మరియు బీజేపీ ఇంచార్జి పులపర్తి వెంకటేశ్వరరావు. ఈ సందర్భంగా ఎల్ బి చర్ల గ్రామ ప్రజలు ముఖ్యంగా త్రాగునీటి సమస్య, డ్రైనేజీ వ్యవస్థ మరియు రోడ్లు సరిగ్గా లేక ఇబ్బందులు పడుతున్నారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జక్కం బాబ్జి, కలవకొలను తాతాజీ, కోటిపల్లి వెంకటేశ్వరరావు, ఆకన చంద్రశేఖర్, వాతాడి కనకరాజు, గుబ్బల మార్రాజు, అందే దొరబాబు, ఒడుగు ఏసు, వట్టిప్రోలు సతీష్, జక్కం శ్రీమన్నారాయణ, పోలిశెట్టి నళిని, కటకంశెట్టి సంజీవరావు, కటకంశెట్టి శుభకర్, పొన్నమండ చింతారావు, కొల్లాటి సూర్యప్రకాష్, కంచర్ల ఫణికర్, కంచర్ల ఫణి కుమార్, తోట వెంకటేశ్వర్లు, బైనపాలెం శివ శంకర్, కటకంశెట్టి పార్థసారథి, సీతారామయ్య, కటకంశెట్టి గోవర్ధన్, తోట విశ్వేశ్వరరావు, గుబ్బల వీరాస్వామి, పొన్నమండ సత్యనారాయణ, కొల్లాటి రాజు మరియు నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## కిరణ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన చిన్నారాయల్



శతఘ్ని న్యూస్: పుంగనూరు: రాజంపేట ఎన్డీయే ఉమ్మడి ఎంపీ అభ్యర్థి, ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు కిరణ్ కుమార్ రెడ్డిని నియోజకవర్గ ఇన్చార్జ్ సిరివేలు చిన్నారాయల్ మర్యాదపూర్వకంగా కలిసి ఎన్నికల ప్రణాళికపై చర్చించి పుంగనూరు నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థిలను గెలిపించే దిశగా అడుగులు ముందుకు వేయాలని ఆయన సూచించారు. మా అది నాయకుడి పవన్ కళ్యాణ్ గారి సూచనల మేరకు జనసేన పార్టీ సంపూర్ణ ఉమ్మడి అభ్యర్థిలను గెలిపించుకునే దిశగా పనిచేస్తామని నియోజకవర్గ చిన్నారాయల్ చర్చించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీజేపీ కన్వీనియర్ మధన్ మోహన్, ఎస్సీ సెల్ నాయకులు కే వీ రమణ, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు చంద్రబాబు, సామల మండల అధ్యక్షులు భూషణ్ రాయల్, పుంగనూరు మండల అధ్యక్షులు పాముల హరి మరియు జనసేన నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

## ఆర్కాట్ రాకతో అరణిలో ప్రభంజనం



శతఘ్ని న్యూస్: తిరుపతి: బలిజసేన వ్యవస్థాపకులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ జనసేన పార్టీలో చేరడంతో తిరుపతి ఉమ్మడి బిజెపి, టిడిపి, జనసేనల పొత్తు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరని శ్రీనివాసులు గెలుపు ఓ ప్రభంజనం లా మారింది. మాజీ ఆంధ్రప్రదేశ్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మరియు బలిజ సేన ప్రధాన నేతలైన ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, బెల్లంకొండ సురేష్ తదితరులను శాలువా కప్పి జనసేన పార్టీలోకి జనసేన నేతలైన డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, ఆకేపాటి సుభాషిని తదితరులు పార్టీలోకి ఆహ్వానించారు. సుమారు 200 మంది ఆర్కాట్ అనుచరులకు జనసేన కండువా కప్పించారు. గాజు గ్లాసు గుర్తును నియోజకవర్గంలో ప్రజలందరికీ గుర్తుండేలా జనసేన పార్టీ గెలుపుకు సహకరించేలా.. బలిజసేన పనిచేస్తుందని ఆర్కాట్ ఈ సందర్భంగా అరణి గారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షులు రాజారెడ్డి, నగర ఉపాధ్యక్షురాలు మలిశెట్టి లక్ష్మి, జనసేనలో చేరిన నాయకులు రాఘవ రెడ్డి, విక్రమన్, సాయి కుమార్, వినయ్, మస్తానయ్య, గోపినాథ్, బాసికర్ల రఘు, వంశి, సుమతి, శ్వేతా, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## కిరణ్, కిషోర్ రెడ్డిలను కలసిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: తిరుపతి: మాజీ ముఖ్యమంత్రి వర్యులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని పీలేరు ఎమ్మెల్యే అభ్యర్థి కిషోర్ కుమార్ రెడ్డిని వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి వారికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చిన తిరుపతి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అరణి శ్రీనివాసులు ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్. జిల్లాలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించారు. జిల్లాలో వైసీపీ పాలనకు సంబంధించిన పలు అంశాలు ఇరువురి మధ్య చర్చకు వచ్చాయి. రాబోవు రోజుల్లో వైసీపీ అరాచక పాలన నుంచి విముక్త ఆంధ్రప్రదేశ్ని తీసుకువచ్చే విధంగా జనసేన బీజేపీ టీడీపీ కలిసికట్టుగా పని చేసి కూటమిని గెలిపించుకునేలాగా పలు అంశాలపైన చర్చించారు. ఈ కార్యక్రమంలో జనసేన టీడీపీ బీజేపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## జనసేనలోకి కొనసాగుతున్న వలసలు

శతఘ్ని న్యూస్: బి.ఆర్.ఎస్ పార్టీ ఏపీ మాజీ అధ్యక్షుడు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ ఆదివారం జనసేన తీర్థం పుచ్చుకున్నారు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పసుపులేటి హరిప్రసాద్, జనసేన టీడీపీ బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అరణి శ్రీనివాసులు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పవన్ కళ్యాణ్ గారి నాయకత్వం, జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి బి ఆర్ ఎస్ పార్టీ ఏపీ మాజీ అధ్యక్షుడు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ తనతో పాటు తన అనుచరులతో జనసేన పార్టీలో చేరటం జరిగింది...జనసేన టీడీపీ బీజేపీ ఉమ్మడి అభ్యర్థి అరణి శ్రీనివాసులు, చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ వారందరినీ పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలన సాగుతోందని దీన్ని ఎదుర్కొనేందుకు జనసైనికులు సిద్ధం కావాలన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు నచ్చి ప్రతి నిత్యం ఎక్కడో ఒక చోట వందలకొద్దీ పార్టీలో చేరడం శుభపరిణామం అని, ఈ చేరికలు చూస్తున్నట్లయితే రేపు రాబోయే ఎలక్షన్లలో కూటమి గెలవటం ఖాయమని, ప్రతి ఒక్కరు కూడా అహర్నిశలు కష్టపడి పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు రాజారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి అకేపాటి సుభాషిణి, రాయలసీమ మహిళా రిజనల్ కోఆర్డినేటర్ ఆకుల వనజ నగర నాయకులు లక్ష్మి, చరణ్ రాయల్ నాగరాజు నగర ముఖ్య నాయకులు, జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.



## నెల్లిమర్ల నియోజవర్గంలో గవర ఉదయ్ శ్రీనివాస్ పర్యటన



శతఘ్ని న్యూస్: ఉమ్మడి విజయనగరం జిల్లా నెల్లిమర్ల నియోజవర్గంలో ఆదివారం రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ గవర ఉదయ్ శ్రీనివాస్ (బన్నీ వాసు) పర్యటించడం జరిగింది. ఈ పర్యటనలో భాగంగా ముఖ్యంగా నెల్లిమర్ల నియోజకవర్గంలో జరిగే ప్రచార కార్యక్రమాలు పర్యవేక్షించి పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో లోకం ప్రసాద్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వబిలిశెట్టి రామకృష్ణ, రాష్ట్ర ప్రచార సంయుక్త కార్యదర్శి పొగిరి సురేష్ బాబు, ఉమ్మడి విజయనగరం జిల్లా కో-ఆర్డినేటర్ శ్రీ కోట్ల కృష్ణ, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా కో ఆర్డినేటర్ పీలా రామకృష్ణ, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా కో ఆర్డినేటర్ కంచరాన అనిల్, పూసపాటిరేగ మండల అధ్యక్షులు జే.ఏ దొర, భోగాపురం మండల అధ్యక్షులు వందనాల రమణ, ఉత్తరాంధ్ర సోషల్ మీడియా మహేష్ మరియు నియోజకవర్గ జనసేన నాయకులు, సోషల్ మీడియా టీం మెంబెర్స్ పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 01 ఏప్రిల్ 2024





## అధికారంలోకి రాబోయేది కూటమి ప్రజా ప్రభుత్వమే




శతఘ్ని న్యూస్: సర్వేపల్లి నియోజకవర్గంలోని వెంకటాచలం మండలం సర్వేపల్లి గ్రామంలో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆధ్వర్యంలో సర్వేపల్లి నియోజకవర్గ వీరమహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని అధ్యక్షతన వీరమహిళా విభాగాన్ని బలోపేతం చేసేందుకు అన్ని మండలాల మహిళా కమిటీలు వేయడం జరిగింది. వెంకటాచలం మండల వీరమహిళా అధ్యక్షురాలిగా సందూరు సాయి శ్వేతా, మండల ఉపాధ్యక్షురాలిగా వలిపి కావేరి, ముత్తుకూరు మండల వీర మహిళా అధ్యక్షురాలిగా మన్నేపల్లి మస్తానమ్మ, పొదలకూరు మండల వీర మహిళా అధ్యక్షురాలిగా గురుపర్తి కామాక్షి రాకేష్ లను నియమించడం జరిగింది. అదే విధంగా సర్వేపల్లి నియోజకవర్గానికి సంబంధించి వీర మహిళా విభాగాన్ని 25 మంది మహిళలతో కమిటీ వేయడం జరిగింది. ఈ సందర్భంగా బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ వచ్చే నెల మొదటి వారంలోగా సర్వేపల్లి నియోజకవర్గంలోని 117 పంచాయతీల్లో కూడా మహిళా శక్తిని తయారుచేసి, భవిష్యత్తులో సర్వేపల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీ వీరమహిళా విభాగం బలంగా ముందుకు తీసుకు వెళ్లడం జరుగుతుంది. వైసీపీ ఐదేళ్ల రాక్షస పాలనలో మహిళలపై దాడులు, దౌర్జన్యాలు, అరాచకాలు విపరీతంగా జరిగాయి. రాబోయే ప్రజా ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పిస్తుంది. వైసిపి రాక్షస పాలనలో మహిళల హక్కులపై పోరాటం చేసి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారు మహిళలకు అండగా నిలిచారు. అలాంటి మహిళా శక్తిని బలోపేతం చేయడమే జనసేన పార్టీ లక్ష్యం. పవన్ కళ్యాణ్ గారి పై నమ్మకంతో నేడు సర్వేపల్లి నియోజకవర్గంలో అన్ని మండలాల్లో మహిళలు ధైర్యంగా ముందుకు రావడం నాకు చాలా ఆనందంగా ఉంది. ఇదే ఉత్సాహంతో వాళ్లందరిని కూడా ఉన్నత స్థాయిలో నిలబెట్టుకునే దానికి నా వంతు నేను కృషి చేస్తానని మనస్పూర్తిగా తెలియజేస్తున్నా. కృష్ణా పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలిగా నియమితులైన నాగరత్నం గారిని సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ తరపున సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నాగరత్నం గారికి సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నుంచి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ మరెన్నో ఉన్నత స్థాయి పదవులను అధిరోహించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు పినిశెట్టి మల్లికార్జున్, వీరమహిళా నాయకురాలు కంటే లక్ష్మి, జయసుధ, ముత్తుకూరు మండల ప్రధాన కార్యదర్శి రహీం, అశోక్, మస్తాన్, సుమన్, చిన్న, నవీన్, వెంకటాచల మండల కార్యదర్శి శ్రీహరి, చెంచయ్య, రామిరెడ్డి, పొదలకూరు మండల నాయకులు సంజు రాకేష్, మనుబోలు మండల నాయకులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మసముద్రం మండలంలో జనసేన, టిడిపి, బిజెపిల ఉమ్మడి ప్రచారం



శతఘ్ని న్యూస్: బ్రహ్మసముద్రం మండలం: కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని, బ్రహ్మసముద్రం మండలంలో, బుడిమేపల్లి, గుడిపల్లి, కన్నేపల్లి, ముద్దలాపురం గ్రామాల్లో జనసేన+టిడిపి+బిజెపి ఉమ్మడి అభ్యర్ధి అమిలినేని సురేంద్రబాబుకి మద్దతుగా అమిలినేని సురేంద్రబాబు తనయుడు యశ్వంత్ చౌదరి మరియు కుటుంబ సభ్యులతో కలిసి జనసేన+టిడిపి ఉమ్మడిగా ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో కళ్యాణదుర్గం నియోజకవర్గం ఇంచార్జ్ బాల్యం రాజేష్ & బ్రహ్మసముద్రం మండల అధ్యక్షులు అంజినేయులు సూచనలతో బుడిమేపల్లి జనసేన నాయకులు కె టి.తిమ్మరాజు, కాలువ ధనంజయ, అనిల్, రాజన్న, గుడిపల్లి జనసేన నాయకులు ఈరన్న, విజయ్, కన్నేపల్లి జనసేన నాయకులు రాజేష్, ముద్దలాపురం జనసేన నాయకులు రామంజి మరియు జనసైనికులు జనసేన పార్టీ తరపున పాల్గొన్నారు.




## స్వార్థ ప్రయోజనాల కోసం కాకుండా పార్టీ కోసం పని చేయాలి!

శతఘ్ని న్యూస్: గిద్దలూరు నియోజకవర్గంలో జనసేన పార్టీ అధ్యక్షుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారిని బలంగా నమ్మిన వ్యక్తిగా గిద్దలూరు నియోజకవర్గం ఇంఛార్జి బెల్లంకొండ సాయిబాబు, జిల్లా నాయకులు, మండల నాయకులు పార్టీ కోసం పని చేస్తున్నారు. గత 5 నెలల క్రితం పార్టీ లోకి వచ్చిన ఆమంచి స్వాములు గారు ప్రకాశం జిల్లాలో కాపు సంఘం అధ్యక్షుడు అని చెప్పుకొని తిరిగే ఆమంచి స్వాములు గారు, కాపులను ఉద్ధరిస్తాను, నాలాంటి నాయకుణ్ణి నమ్మండి, నా లాంటి నాయకుణ్ణి కాపాడు కొనండి అని చెపుతారు. చీరాల నియోజక వర్గంలో కొన్ని సందర్భాల్లో నేను తోపును అని చెప్పే మీరు చీరాల నియోజక వర్గంలో ఎన్.డి.ఏ కూటమి అభ్యర్ధి గెలుపునకు కృషి చేయగలరు అనీ కోరుచున్నాము. ఆమంచి గిద్దలూరు నియోజకవర్గంలో కాపులు మధ్య చిచ్చు పెడుతూ విభేదాలు సృష్టిస్తున్నారు. బలిజ కులం చెందిన మెజారిటీ నాయకులు పొత్తు ధర్మాన్ని పాటిస్తూ ఓట్లు వేయడానికి సిద్దంగా వున్నారు. పొత్తు అని చెప్పి అన్ కండిషన్ గా బలిజలు ఓట్లు వేయడం వలన ఎన్నికల అనంతరం మీ పరిస్థితి కరివేపాకు లాగా అయిపోతుంది అని కులాన్ని రెచ్చ గొడుతున్నారు. జనసేన పార్టీ చేరిన 3 నెలలకే చీరాల నియోజక వర్గంలో ఇంఛార్జిగా పార్టీ అధ్యక్షుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పదవి ఇచ్చినారు. ఇచ్చిన తరువాత పార్టీ కోసం ఏమి చేశారు. 2008 నుండి 15 సంవత్సరాల నుండి పవన్ కళ్యాణ్ గారి బాటలో నడిచే సాయిబాబు గారిని కాదని మీకు ఇంఛార్జి పదవి కావాలని కోరడం ఎంత వరకు సమంజసం?. గిద్దలూరు నియోజకవర్గంలో ఎంతో ప్రశాంత మైన వాతావరణంలో ఎన్నికలు జరుగుతాయి. ఎన్నికల అనంతరం అందరూ కలసి మెలసి వుంటారు. కానీ ఆమంచి రాజకీయ ఎదుగుదల కోసం కులాన్ని రెచ్చ గొడుతు పబ్బం గడుపు కావాలని చూస్తున్నారు. ఇలాంటి స్వార్థ ప్రయోజనాల కోసం కాకుండా పార్టీ కోసం పని చేయాలని కోరుచున్నము. గిద్దలూరు నియోజక వర్గం నాకు అన్యాయం జరిగిందని మీరు అందరూ నాకు అండగా నిలబడాలని కోరడం సమంజసం కాదు, నాయకులను కార్యకర్తలను తప్పు దోవ పట్టించడం మంచిది కాదు, మీరు వ్యవహరించే విధానం వలన వైసిపి మేలు జరిగే విధంగా వుంది. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లంకా నరసింహారావు, జిల్లా సంయుక్త కార్యదర్సులు కాల్వ బాల రంగయ్య, గజ్జలకొండ నారాయణ, కంభం మండల అధ్యక్షులు తాడిసెట్టీ ప్రసాద్, బెస్తవారపేట మండల అధ్యక్షుడు ముంతల మధు సుదన్ రెడ్డి, అర్ధవీడు మండల అధ్యక్షులు కలగొట్ల అల్లురయ్య, రాచర్ల మండల అధ్యక్షులు అలిశెట్టి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శులు దమ్ము తిరుపాలు, తుమ్మలపల్లి లోకేష్, సంయుక్త కార్యదర్సులు వేము ప్రవీణ్, షేక్ హాజ్మతుల్ల, మీనిగ నాగేశ్వర రావు, కార్యదర్సులు ఇల్లురీ అనిల్ కుమార్, గాజుల సురేష్, చట్టీ శ్రీను, శ్రీపతి కృష్ణయ్య, గుర్రాల రామకృష్ణ, పార్శ బాలయ్య, కోళ్ల రమణ, బీరల శంకర్, బాలరాజు, రంగయ్య, మాచర్ల వెంకట రెడ్డి, దేవసహాయం, వి డాని, ముత్యాల సాయి, బండి పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

